www.suryaa.com

# సూర్య

18వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 15, మార్చి 2025 పేజీలు - 8

## ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం...

కనగల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన కనగల్‌లో శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవంను శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. మధ్యాహ్నం 1గం.లకు శ్రీ వేణుగోపాల స్వామి వారి ఎదుర్కోళ్లు అర్చక స్వాములు జరిపి అనంతరం మధ్యాహ్నం 2గంటలకు శ్రీ వారి కళ్యాణ మహోత్సవంను అర్చకులు పల్లిగుంతల వెంకన్నచార్యులు, నర్సింహ్మాచార్యులు, భాస్కర్, సుబ్రమణ్యంల సమక్షంలో వేద మంత్రోత్సవాలు, డప్పుచప్పుళ్ళ నడుమ ఘనంగా చేపట్టారు. కళ్యాణంకు పట్టువస్త్రాలను వంశపారంపర్య ధర్మకర్తలు శ్రీ అక్కినేపల్లి తిరుమలనాథ్, అక్కినేపల్లి డాక్టర్ శ్రీనివాసరావు,అక్కినేపల్లి గోపాల్‌రావు,శ్రీనివాస చక్రవ ర్తులు అందజేసారు. అదేవిధంగా నర్సింగు సునిత కృష్ణయ్యగౌడ్, నర్సింగు లలిత శ్రీనివాస్‌గౌడ్, నర్సింగు మురళీధర్ రాధిక దంపతులు, నర్సింగు కుమారస్వామి దంపతులు, నర్సింగు లక్ష్మయ్యగౌడ్ దంపతులు, వడి బియ్యం, తలంబ్రాలను అందజేసారు. కళ్యాణం అనంతరం పులిహోర దాత వట్టే శంకర్, అన్నదానంను గ్రామానికి చెందిన దాతలు, నాయకులు సమిష్టిగా కలిసి నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ చిట్ల లింగయ్య, మట్లపల్లి వెంకన్న, వట్టే గణేష్, పందుల శంకరయ్య, ఓరుగంటి శంకరయ్య,ఈశ్వరయ్య,వేముల నరహరి, నక్కల అశోక్, నర్సింగు మధు, బెజవాడ శ్రీహరి, సురేష్,పోశమల్ల వెంకన్న, నర్సింగు వెంకటేశం(లోకల్), మన్మధ, సింగం నరేష్,వీరమళ్ళ యాదయ్యగౌడ్, సురిగల యాదయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ రాయల వెంకటమ్మ యాదయ్య, రాయల శ్రవన్, శంకర్, కళాకారుల బృందం నిర్వహకుడు రాయల గోపాల్, కందికట్టే నవీన్ తదితరులు పాల్గోన్నారు.





# దుమారం రేపుతున్న ఎంఈఓ వ్యవహారం

### ప్రమాణ స్వీకారం చేయించడంపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం

### భీమనపల్లి పాఠశాలకు వెళ్లడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఒక ఉపాధ్యాయ సంఘానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మర్రిగూడ విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ పై మండలంలో వ్యతిరేకత వ్యక్తమౌతోంది. చింతపల్లి మండలంలో విటి నగర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి స్టడీ అవర్ నడుస్తున్న సమయంలో పిఆర్టియు ప్రధాన కార్యదర్శి ప్రమాణస్వీకారం ఆయన నిర్వహించడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఒక ఇన్చార్జ్ మండల విద్యాధికారిగా వ్యవహరిస్తూ ఓ ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి ప్రమాణ స్వీకారాన్ని దగ్గరుండి చేయించడం మండలంలో హాట్‌టాపిక్‌గా మారిపోయింది. ఇంచార్జ్ ఎంఈఓ పిఆర్‌టియు సంఘానికి అనుబంధమైన వ్యక్తి కావచ్చు కానీ ఇన్చార్జి ఎంఈఓ హోదాలో అధికారికంగా ఒక పిఆర్టియు సంఘ ప్రధాన కార్యదర్శి ప్రమాణస్వీకారం చేయించరాదని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులను పర్యవేక్షించే ఉన్నత అధికారి ఏ సంఘానికి అనుకూలంగా ఉండరాదు అనేది ఆయా ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఇక ఇది పక్కకు పెడితే ఇంచార్జ్ ఎంఈఓ హోదాలో ఉన్న బిట్టు శ్రీనివాస్ భీమనపల్లి ప్రధానోపాధ్యాయులుగా పాఠశాలకు ప్రతిరోజు వెళ్లడం లేదని భీమనపల్లి మాజీ ఎంపిటిసి సిలువేరు విష్ణు ఆధ్వర్యంలో గ్రామ యువత ప్రశ్నలు సంధిస్తున్న పరిస్థితి. ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాఠశాలలను అభివృద్ధి చేసే విధంగా ముందుకు వెళు తున్నారని విద్యార్థి నాయకుడు చిలువేరు విష్ణు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన సమయానికి హాజరుకాని ఉపాధ్యాయులపై ఎంఈఓ ఫోకస్ చేయాలని మాజీ ఎంపిటిసి చిలువేరు విష్ణు అన్నారు.

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ఎస్పీ

*నల్గొండ జిల్లా బ్యూరో*

హెూలీ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే హెూలీ, దీపావళి లాంటి అన్ని పండగలను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిపి నిర్వహించుకోవడంలో ఆనందం ఉంటుందని అన్నారు. ఈ హెూలీ పండుగ జిల్లా ప్రజలకు సుఖసంతోషాలను కలిగించాలని, అలాగే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్‌తో పాటు జిల్లా కలెక్టర్ భర్త ఐఏఎస్ అధికారి భవేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు, ఎస్పీ కుటుంబ సభ్యులు, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కిడ్నీ సమస్యలకు కామినేనిలో అత్యాధునిక రోబోటిక్ చికిత్సలు

## యూరాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ సూర్యప్రకాశ్ సూచనలు




హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గడిచిన దశాబ్ద కాలంగా వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు..అన్ని వయసుల వారికీ కిడ్నీ సమస్యలు బాగా ఎక్కువ అవుతున్నాయని కామినేని ఆస్పత్రి యూరాలజీ విభాగం డైరెక్టర్,సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్. వి. సూర్యప్రకాశ్ అన్నారు. కిడ్నీలకు సంబంధించిన సమస్యలన్నింటికీ కామినేని ఆస్పత్రిలో అత్యాధునికమైన రోబోటిక్ శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రపంచ కిడ్నీడే సందర్భంగా ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఒక ప్రత్యేక ప్యాకేజిని ఆవిష్కరించి, ఈ ఆయన మీడియాతో మాట్లాడారు. అధిక రక్తపోటు, మధుమేహం,నొప్పినివారణ మందులను అతిగా వాడడం, జీవనశైలిలో మార్పులు,జంక్ ఫుడ్, మాంసాహారాలు ఎక్కువగా తీసుకోవడం లాంటి కారణాల వల్ల ప్రధానంగా కిడ్నీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. కామినేని ఆస్పత్రిలోనే రోజుకు సుమారు 40 మంది వరకు కిడ్నీ సంబంధిత సమస్యలతో వస్తున్నారు అన్నారు. యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల్లో కలిపి ఉన్న ఆరుగురు సీనియర్ వైద్య నిపుణులు వీరిని క్షుణ్ణంగా పరిశీలించి తగిన చికిత్సలు అందిస్తున్నాం. ఇటీవలి కాలంలో కిడ్నీల్లో రాళ్లు, పలు రకాల కణితులు, ప్రోస్టేట్ సమస్యలు ఉంటున్నాయి. కిడ్నీలు విఫలమైనవారికి ఇక్కడ అన్నిరకాల డయాలసిస్ సదుపాయాలు ఉన్నాయి. హీమోడయాలసిస్, పెరిటోనియల్ డయాలసిస్..ఇలా అన్నీ చేస్తున్నామని తెలిపారు. జీవన్మృతుల నుంచి అవయవాలు సేకరించి మార్పిడిచేసే కెడావర్ ట్రాన్స్ప్లాంటేషన్లు ఆస్పత్రిలో బాగా జరుగుతున్నాయి. గడిచిన 20 రోజుల్లోనే ఐదుగురికి ఇలా కిడ్నీలు మార్చాము. లైవ్ డోనార్ సర్జరీలు అయితే దాతకు కూడా లాప్రోస్కొపిక్ పద్ధతిలో చేస్తున్నాము. దానివల్ల సమస్య తక్కువగా ఉండి, త్వరగా డిశ్చార్జి అయ్యే అవకాశం ఉంటుంది. సీఎంఆర్ రోబో అనే అత్యాధునిక రోబో సాయంతో రోబోటిక్ శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు.వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి: గత కొన్ని సంవత్సరాలుగా వేసవిలో ఉష్ణోగ్రతలు బాగా ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటప్పుడు తగినంత నీరు తీసుకోకపోతే శరీరంలో క్రిస్టల్స్ ఏర్పడి, అవి చివరకు కిడ్నీల్లో రాళ్లుగా మారుతాయి. ఈ సమస్య వేసవిలోనే ఎక్కువగా కనిపిస్తుంది. అందువల్ల రోజుకు రెండు లీటర్ల మూత్రవిసర్జన జరిగేలా నీళ్లు తాగాలని రోగులకు సూచిస్తున్నాము. అంటే రోజుకు మూడున్నర నుంచి నాలుగు లీటర్ల నీళ్లు తాగాలి. దాంతోపాటు ఆరంజ్, నిమ్మకాయ, దబ్బకాయ లాంటి సిట్రస్ జాతి ఫలాలను వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి. వీటిలో ఉండే కొన్ని లక్షణాలు కిడ్నీల్లోరాళ్లు ఏర్పడకుండా అవుతాయి. వేసవిలో శరీరానికి తగినంత హైడ్రేషన్ అవసరం. అలాగే ఉప్పు వాడకం బాగా తగ్గించాలి. సోడియం ఎక్కువైతే అదే రాళ్లు ఏర్పడడానికి కారణం అవుతుంది. దాంతోపాటు అధిక రక్తపోటు, మధుమేహాలను అదుపులో ఉంచుకుంటే కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు అని డాక్టర్ సూర్యప్రకాశ్ వివరించారు. సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, డాక్టర్. వి. విష్ణువర్ధనరెడ్డి మాట్లాడుతూ,శరీరానికి తగినంత వ్యాయామం ఇవ్వడంతో పాటు..మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలి. సమతులాహారం తినాలి. తాజా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు రక్తంలో ఆమ్లం మోతాదును తగ్గించి కిడ్నీలను కాపాడతాయి. వీలైనంత వరకూ ఇంట్లో వండిన ఆహారమే తినాలని సూచించారు. సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్. ఎ. సంతోష్కుమార్ మాట్లాడుతూ,కిడ్నీ వ్యాధుల తొలిదశలో పెద్దగా లక్షణాలేవీ ఉండవు. చివరి దశలో కిడ్నీలు పూర్తిగా విఫలమవుతాయి. జబ్బు ముదురుతున్న కొద్దీ లక్షణాలు బయటపడతాయి. నిస్సత్తువ, మూత్రంలో నురగ, రక్తం పడటం, పాదాలు, కాళ్ల వాపులు, ఆయాసం, రక్తపోటు బాగా పెరగడం వంటివి కనిపిస్తాయి. అందువల్ల ఇలాంటి లక్షణాలేవైనా గమనిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని చెప్పారు.

# మౌలాలి కార్పొరేటర్ ఇంట హోలీ సందడి

## తరలి వచ్చిన కాలనీ వాసులు, బీజేపీ శ్రేణులు

## హోలీ సంబురాలలో పాలు పంచుకున్న.. కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హోలి పండుగ సంబురాలలో మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ దంపతులు పాల్గొని హిందూ బంధువులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి నివాసానికి కాలనీ ప్రెసిడెంట్లు, బీజేపీ ,కార్యకర్తలు తరలి రాగా పరస్పరం రంగులు పూసుకుని తన ఇంటి ఆవరణలో హోలి పండుగ సంబరాలు ఘనంగాచేసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..చెడుపై జరిపిన పోరాటంలో మంచి సాధిం చిన విజయమే హోలీ పండుగ అన్నారు. ప్రకృతిలో ఎన్నో రంగులు రోజు మనం చూస్తుంటాం. ఆ రంగుల ను చూసి కళ్ళు ఆస్వాదిస్తాయి. కళ్ళు మాత్రమే ఆస్వాదించే రంగులు సంవత్సరానికి ఒకరోజు ఒకరిపై ఒకరు ఆ రంగులతో ఆడుకోవడం, చల్లుకోవ డం ఒక వింత అనుభవం. ఈ అనుభూతి కేవలం హిందువులకే సొంతమని ఈ సంద ర్భంగా రంగుల పండుగ (హోలీ) శుభాకాం క్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్కే హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ పోసెట్టి , క్రియేటివ్ కాలనీ ప్రెసిడెంట్ లోకనాథం, మోహన్, గోకు ల్ నగర్ సెక్రటరీ లక్ష్మణ్ గౌడ్, నాయకులు కిరణ్, దళిత మోర్చా నాయకుడు మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఘనంగా హోలీ సంబురాలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కార్యాలయం వద్ద శుక్రవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ కార్యకర్తలు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రంగుల పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపు కున్నారు. ఆయనే స్వయంగా రంగులు పూసి హోలి శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ సందర్భంగా ఆయన తన కార్యాలయం ఎదుట ఉదయమే రంగులు చల్లుకుంటూ ఆనందంగా హోళి సంబరాల్లో పాలుపంచు కున్నారు. హోలీ పండుగ ఐక్యతకు, స్నేహానికి ప్రతీకగా నిలుస్తుందని కార్పొరేటర్ శ్రవణ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాముయాదవ్, దొమ్మాటి.సంతోష్ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# నల్లకుంటలో హోలీ వేడుకలు



హైదరాబాద్ / మేజర్ న్యూస్:నల్లకుంట సంక్షేమ సంఘం, ప్రతినిధుల అద్వర్యంలో, స్థానిక పాత రామాలయ పరిసరాల్లో, హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం జరిగిన రంగుల వేడుకల్లో కాలనీ ప్రతినిధులు గోపి ముదిరాజ్, జి లక్షణ్, పి ఎన్ చారి అధ్యర్యంలో మిఠాయిలు, పళ్ళు, చల్లని పానీయాలను ప్రజలకు అందించారు. కుల, మతాలకు అతీతంగా హోలీ పండుగను జరుపుకున్నట్టే, ఇదే నెలలో వొస్తున్న రంజాన్ పర్వదినాన్ని సైతం అందరూ ఆస్వాదించా లని వారు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. పర్వదినాలు ఆయా, మతాల సంప్రదాయలకు, చరిత్రకు, విశ్వాసాలకు నెలవుగా నిలుస్తున్నాయన్నారు.రంగుల వెదజల్లుడులో, అందరూ సమానమనే అర్ధం దాగుందన్నారు.

# రంగుల పండగ హోలీ శుభాకాంక్షలు

## తెలిపిన జిల్లా గణేష్ నేత



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లో కాలనీ వాసుల, శ్రేయోభిలాశులకు మధ్య కమదహనం చేసి హోలీ పండుగ శుభాకాంక్షలు డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామదహణంలో మనలోని ఈర్ష ద్వేషం అసూర్యను దహిపంపజేసి హోలీ పండుగతో కొత్త ఉత్సహంతో ప్రేమ అనురాగం ఆప్యాయతలమధ్య నూతన ఉత్సహంతో హోలీ పండుగ సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# మధురానగర్‌లో హోలీ వేడుకలు



హోళీ పండుగ నేపథ్యంలో మధురానగర్ వాసులు శుక్రవారం సంబురాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా మధురానగర్ బీ-బ్లాకులో నవయువ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హోళీ వేడుకలు అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. బీ-బ్లాకు వాసులు శ్రీకాంత్‌రెడ్డి, వంశీ కిరణ్, రాజేంద్రప్రసాద్, ధర్మారెడ్డి, ప్రియారెడ్డి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సస్పెన్షన్ ఎత్తివేయకపోతే భారీ నిరసనలు చేస్తామన్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు పపట్ల నరహరి మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అక్రమ సస్పెన్షన్ను ఎత్తివేయాలని కోరుతూ శుక్రవారం నాడు యాదగిరిగుట్ట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి యాదగిరిగుట్ట బస్టాండ్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను చెప్పుతో కొడుతూ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య మాట్లాడుతూ ప్రశ్నించే గొంతును నొక్కే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఈ సస్పెన్షన్ ఎత్తివేసేదాకా భారీ నిరసనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులుపపట్ల నరహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్న ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెరబోయిన సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ముక్కెర్ల సతీష్ యాదవ్, ఆరే శ్రీధర్ గౌడ్, గడ్డం చంద్రం, దండబోయిన వీరేశం, ఆకుల శ్రీనివాస్ యాదవ్, ఎస్.కె.నజీర్, సారాశి రాజేష్, రేకల రాజు, పయ్యావుల శ్రీనివాస్, గడ్డమీది రాజాలు, కంసాని స్వామి, బుడిగ సత్తయ్య ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత బ్రహ్మోత్సవాలు

## 16వ తేదీ ఆదివారం నుండి 22వ తేదీ శనివారం వరకు

## ప్రతిరోజు హోమాలు, అన్నదాన కార్యక్రమాలు

## పలువురు ప్రముఖులకు ఆహ్వానాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర్ నగర్ కొండపైన ఉన్న శ్రీ శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత బ్రహ్మోత్సవాలు, జాతర సందర్భంగా పలువురు ప్రముఖులను కలిసి ఆహ్వానించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, పలువురు ప్రముఖులు, స్వామీజీలు, వ్యాపారవేత్తలు, వివిధ పార్టీల నాయకులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# రెండవ రోజు తీదేడులో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలో రెండవ రోజు శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం గుట్టపై ఆలయంలో గ్రామ భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్ర థోత్సవాల కార్యక్రమాలను దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వారం రోజులు గుట్టపై వివిధ కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న భక్తులకు గుట్టపై నిత్య అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ కాయతి. జితేందర్ రెడ్డి భక్తులకు అందజేస్తున్నారు. అదేవిధంగా గుట్టపై మంచినీటి సౌకర్యం, విద్యుత్ లైట్లు సకల సౌకర్యాలు భక్తులకు సమకూర్చారు. రాత్రి సమయంలో భక్తులకు కాలక్షేపం కోసం గుట్టపై భజన కార్యక్రమాలు సాంస్కృతి కార్యక్రమాలు ప్రతినిత్యం జరుగుతున్నాయి. ఈనెల 16నస్వామి వారి కల్యాణం, 17న వనమహోత్సవం, 18న రదోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ధరణి పతి రమణారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, కొరివి యాదగిరి, ధరూరి ఆచార్య, ఆత్రేయ, అయితమోని మల్లయ్య, సొనగంటి కృష్ణమాచారి, కొరివి రాధాకృష్ణ, మర్రు మీనా రావు, సాయి, ముద్ద వెంకటయ్య, బెక్కం శ్రీను, మెండే యాదయ్య, బొడ్డు గణేష్, పురహితులు సురభి కృష్ణమూర్తి శర్మగ్రామ పెద్దలు, బ్రహ్మోత్సవ కార్యక్రమాల కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



కోదాడ, మేజర్‌న్యూస్ : హిందూ ముస్లింల ఐకమత్యానికి సోదర భావానికి రంజాన్ మాస ఇఫ్తార్ విందులు ప్రతికలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో జానీ మియా జ్ఞాపకార్థం వారి కుమారులు రెహమత్ అలీ, అజ్మత్ అలీ లు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ప్రారంభించి మాట్లాడారు. ఇఫ్తార్ విందులు మతసామరసాన్ని పెంచుతాయని దాన ధర్మాలకు కొలువైన రంజాన్ మాసంలో ఆర్థికంగా ఉన్న ముస్లిం సోదరులు పేదలకు చేయూతని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, రెహమత్ అలీ, అజ్మత్ అలీ, షేక్ అబ్బు బాజాన్ అలీమ్ రఫీ ఆరిఫ్ కలీం ఖాదర్ బషీర్ నిస్సార్ బడే మియా షాకీర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పరీక్ష వ్రాస్తే విజయమే

## గ్రూప్ 3 ఫలితాల్లో కూడా సత్తా చాటిన సాయి కృష్ణారెడ్డి



మోత్కూరు, మేజర్‌న్యూస్ : ఇటీవల విడుదలైన గ్రూప్2 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించిన గుర్రం సాయి కృష్ణారెడ్డి శుక్రవారం విడుదలైన గ్రూప్-3 ఫలితాల్లోనూ సత్తా చాటాడు. ఈ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 29వ ర్యాంకు(హాల్ టికెట్ నెంబర్ 229290 5073) సాధించి ఔరా అనిపించారు. ఈ ఫలితం తో సాయికృష్ణ గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 ఉద్యోగాలు సాధించినట్టు అయింది. గ్రూప్-1లో 900మార్కులకు గాను 446 మార్కులు సాధించినట్టు తెలుపుతూ ఏదో ఒక సర్వీసు వచ్చే అవకాశం ఉన్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సాయి కృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రెవిన్యూ డిపార్ట్‌మెంట్ జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. సాయికృష్ణ రెడ్డి వరుస విజయాలు, మేధాశక్తి పట్ల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రిపై పోలీసులకు ఫిర్యాదు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 14): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 12వ తేదీన రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రసంగంలో కేసీఆర్‌ను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, శంబిపూర్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్ రెడ్డి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ ఉద్రిక్తతలకు దారితీసేలా ఉన్నాయని, రెచ్చగొట్టే విధంగా మాట్లాడినందుకు రేవంత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేట్ బషీరాబాద్ పోలీసులను కోరారు.

# అంబరాన్నంటిన హోలీ సంబరాలు..





కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 14):కుల్కచర్ల మండల వ్యాప్తంగా శుక్రవారం హోలీ పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే తమ తమ గ్రామంలో చిన్నా పెద్ద భేదం లేకుండా చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువతీయువకులు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుని హోలీ పండుగలో పండుగలు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు ఉదయం నుండే అడుతు, పాటలు పాడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకు ంటూ ఆనందంగా గడిపారు. గ్రామంలో వీధులు రంగులమయం అయ్యాయి. నాయకులు ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# పాంబండ ఆలయంలో ఘనంగా రుద్ర హోమం....



పాంబండ ఆలయంలో రుద్ర హోమం నిర్వహిస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 14):కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం రుద్రహోమం వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే భారీ ఎత్తున ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి రుద్ర హోమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి మాట్లా డుతూ... ప్రతి నెల పౌర్ణమికి ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్న ట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు, ఆలయ అర్చకులు పాండు శర్మ, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# హోలీ సంబరాలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాల్లో రామన్నపేట పట్టణంలో ప్రజలు హెూలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకరి పై మరోకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు.రామన్నపేట పట్టణంలోని పలు వీధుల్లో హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. పాత బస్టాండ్ నుండి సుభాస్ సెంటర్ వరకు డప్పు వాయిద్యాలతో హెూలీ పండుగ సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతిని ధులు, యువతీ యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ



గ్రామాలలో శుక్రవారం హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. వయసుతో సంబంధం లేకుండా, కుల,మతాలకతీతంగా రంగురంగుల కుంకుమ చల్లుకుంటూ, స్వీట్లు పంచుకుంటూ ఆనందోత్సవాల మధ్యన హెూలీ నిర్వహించుకున్నారు. కాముని దహనం చేశారు.

**భువనగిరి :** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్



భువనగిరి పట్టణ స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఘనంగా హెూలీ పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ మంచి పై చెడు ఎప్పుడు ప్రభావం చూపబోదని, పురాణాల నుంచి ఇప్పటి ప్రస్తుత కాలం వరకు చెడుపై మంచి ఏప్పుడు విజయం సాధిస్తుంది అని అలాగే భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు దేశ ప్రజల గురించి ఎప్పుడు మంచి చేసే వ్యక్తి అని అలాంటి వ్యక్తికి విజయం ఎల్లప్పుడూ సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ నాయకులు నర్ల నర్సింగరావు, చందా మహేందర్ గుప్తా, నీలం రమేష్, పట్నం కపిల్, కోళ్ల పరమేష్, మండల అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి, ఎదగాని సంతోష్, రత్నాపురం శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, తంగళ్ళపల్లి గిరిధరాచారి, కోళ్ల సుధాకర్, మంగు నరసింహారావు, ఉడుత ఆంజనేయులు, బట్టు క్రాంతి, ఉషా కిరణ్, కొల్లిచెలిమ మల్లికార్జున్, పెంటపోయిన నాగరాజు, గీస కొండల్, ఎరుపుల శివ, నాగు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్‌లో మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో హెూలీ పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరి జీవితాలలో హెూలీ పండుగ సంతోషం సంబరమనే సప్తవర్ణాలతో నిండిన ఇంద్రధనస్సు రంగులు పులుముకోవాలని ప్రజలందరికీ పాడిపంటలు ఆయురారోగ్యాలు సుఖ శాంతులతో



సుభిక్షంగా ఉండాలని కోరడం జరిగింది. హెూలీ సందర్భంగా ప్రజలంతా సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ ఎలాంటి అవంతరాలు లేకుండా జాగ్రత్తగా హెూలీ పండుగ జరుపుకోవాలని అంతేకాక హెూలీ పండుగ సందర్భంగా యువత వేగంగా బైకులు నడపడం విన్యాసాలు చేయడం వంటివి చేయకుండా ఇంటి వద్దనే స్నేహితులతో కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా హెూలీ పండుగ జరుపుకోవాలని కోరడం జరిగింది. కర్కల సుదర్శన్, బర్రె మహేందర్, బర్రె నరేందర్, గోపే బాబు, రాము, దర్గాయి గణేష్, దాసరి మధు, నరేష్, రాజు, ప్రవీణ్, సాయి, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** మున్సిపల్ పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన పుర ప్రముఖులు,



నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు ఆడిన హెూలీ వేడుకల్లో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. పలువురితో కలిసి ఆటపాట ఆడి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వారికి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని ఆయన అన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవని, ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. హెూలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు, సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తులు పుర ప్రముఖులు పోతం శెట్టి కరుణాకర్, దాత్రక్ దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నరసింహ, మాజీ కౌన్సిలర్ ఈ రపాక నరసింహ, బెండ శ్రీనివాస్, పిట్టల బాలరాజు, బచ్చురాజు, నాకోటి రాము, సుధాకర్ జెర్సీ, పూస సత్యం, నువ్వుల నరసింహ, దేవేందర్ తదితరులు పాల్గొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

**గుర్రంపోడ్ :** శుక్రవా రం గుర్రంపోడు మండ లంలోని చామ్లేడ్, పిట్టలగూడెం






గ్రామాల లో ఘనంగా హెూలీ సంబరాలను నిర్వహిం చారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. వసంత రుతువు ఆగమనంతో వచ్చే తొలి వేడుక హెూళి చిన్న పెద్ద లేకుండా ఉత్సాహంగా సంతోషంగా జరుపుకునే హెూలీ పండుగ అందరి జీవితంల్లో వెలుగులు నింపాలని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాలడుగు వెంకులు కృష్ణయ్య శేఖర్, చిరంజీవి శశిధర్, పవన్, శ్రీధర్, సతీష్, గోవర్ధన్, దుర్గాప్రసాద్, రాంప్రసాద్, సాయి గణేష్, సాత్విక్ శ్రేష్ట శ్రీ, శరణ్, విక్రమానందు పాల్గొన్నారు.

**కోదాడ :** హెూలీ వేడుకలను కోదాడలో శుక్రవారం ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య కేరింతల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే వయసుతో నిమిత్తం లేకుండా పెద్దలు యువతీ యువకులు మహిళలు చిన్నారులు వీధుల్లోకొచ్చి రంగులు చల్లుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ రంగుల హెూలీలో అన్ని పార్టీల నాయకులు ఆనందంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.



**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రము మండల వ్యాప్తంగా





హెూలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం యువత, మహిళలు, పిల్లలు హెూలీ వేడుకను రకరకాల రంగులతో ఉల్లాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పురపాలక కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం, 101 యూత్ అసోసియేషన్, టై అండ్ డై అసోసియేషన్, వివిధ యువజన సంఘాల వారు డప్పులతో రంగులతో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**తుర్కపల్లి :** గిరిజనుల సాంస్కృతిక సంప్రదాయంలో ఆనవాయితీగా వస్తున్న



పండుగలలో ఒకటి హెూలీ పండుగను ప్రత్యేకతగా ఆటలు ఆడుకుంటూ పాటలు పాడుకుంటూ నృత్యాలు చేసుకుంటూ ఒకరినొకరు రంగులు పూసుకుంటారు. ఇది గిరిజనులలో క్రమంగా వస్తున్న ఆనవాయితీ అని గిరిజనుల మత పెద్దలు చెబుతున్న చరిత్రగా భావిస్తారు. శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండలంలోని భీల్యానాయక్ తండాలో ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజనులతో కలిసి హెూలీ ఆడి నృత్యాలు చేసి ఒకరినొకరు రంగులు పూసుకొని తండ వాసులకు శుభాకాంక్షలు తెలిపి హెూలీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, పెద్ద మతం, కులం తేడా లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకునే పండుగ హెూలీ పండుగ అని అన్నారు..ప్రజలందరూ హెూలీ పండుగ సందర్భంగా గిరిజనులు, తండవాసులు, ఆలేరు నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుణ్ణి కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, నాయకులు దేవరుప్పల ఐలయ్య, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, రాజారాం నాయక్, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, పనగట్ల సుదర్శన్, వల్లపు రమేష్, రామగొని వెంకటేష్ గౌడ్, పట్టు నాయక్, డొంకని వెంకటేష్, నిఖిల్ గౌడ్, పాంగల బాలకృష్ణ, ఎరుకల వెంకటేష్ గౌడ్, సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుక్క కాటుకు బలవుతున్న ప్రజలు

మోతె, మేజర్‌న్యూస్ : మండలంలో చిన్న పెద్ద లేకున్నా రోజు దాడులు చేస్తున్న వీధి కుక్కలు కుక్కల బెడద నుండి కాపాడాలని స్థానిక నాయకులు కోరుతున్న గ్రామ ప్రజలు మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ నందు శుక్రవారం కుక్కల బెడద రోజురోజుకు ఎక్కువ కావడంతో ప్రజల ఆందోళన.. రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన రాచకొండ ఎల్లమ్మ ఉదయం ఇంటి ముందల ముగ్గు వేయుచుండగా ఒక్కసారి కుక్కలు ఎల్లమ్మ దగ్గరకు వచ్చి కరవడంతో ఏం చేయాలో పరిస్థితి ఉన్న ఎల్లమ్మను అక్కడ ఉన్న ప్రజలు కుక్క కాటు నుండి ఎల్లమ్మను రక్షించారు. గ్రామంలో రోజురోజుకు చిన్న పెద్ద తేడా లేకుండా కుక్కలు కాటు వేయడంతో ప్రజలు త్రీవ ఆందోళన గురవుతున్నారు. తక్షణమే ఈ కుక్కల బెడద నుండి గ్రామ ప్రజలని కాపాడాలని గ్రామ స్పెషల్ అధికారిని కోరుకుంటున్నారు.

# ప్రజాపాలన కాదు నియంతృత్వ పాలన

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం - సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

**- ఎమ్మెల్యే జి.జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసన**





మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కాకుండా నియంతృత్వ పాలన నడుస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం విమర్శించారు. గురువారం సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ వేటు వేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు శుక్రవారం మునుగోడు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయంతోనే బిఆర్ఎస్ గొంతునొక్కే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందన్నారు. కమిషన్లు, ఢిల్లీకి పంపే మూటలపై సభలో చర్చకు రావద్దనే మా పై ఇలాంటి దుచ్చర్య పాల్పడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ చేశారన్నారు. అందుకు ప్రజా కోర్టులో కాంగ్రెస్‌కు శిక్ష తప్పదన్నారు. బిఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కి ఏదో సాధించామన్న భ్రమలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని ఆరోపించారు. 420 హామీల పై నిలదీస్తుంటే ప్రభు త్వం తట్టుకోకే ఇలాంటి చర్యలు పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, బిఆర్ఎస్ పార్టీ సంయు క్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్, సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్‌లు మేకల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి సాంబయ్య, బోయ లింగస్వామి, యడవల్లి సురేష్, దోటి కరుణాకర్, అయితగోని విజయ్, ఐతరాజు పర్వతాలు, సింగం సైదులు, బండారు శ్రీనివాస్, దుబ్బ రాజశేఖర్, జీడిమెట్ల జలంధర్, పందుల రాజేష్, దొమ్మటి శ్రీను, సురిగి రవి, నందిపాటి వెంకన్న,దండు మహేష్, యాదగిరి, వెంకన్న, ఐయితరాజు వెంకన్న పాల్గొన్నారు.

# ఈనెల 16న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఈనెల 16 నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ గోదాం వద్ద సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడినారు. ఈనెల 16న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ గోదాం ఆవరణలో భారీ బహిరంగ సభ జరగనుందని దానిని విజయవంతం చేయాలని ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏబిసిడి వర్గీకరణ, బీసీ కుల గణనకు అనుకూలంగా తీర్మానం చేపట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి భారీ నీటి పారుదల, పౌరసరపరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, డిసిసిబి డైరెక్టర్,సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న (బి.ఎన్), రాష్ట్ర ఎన్ఎస్ యుఐ కాంగ్రెస్ నాయకులు కొమ్ము జోహార్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని మాజీ డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న బాలే బోయిన పున్నయ్య గౌడ్ కూతురు ఉమాకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిత్ర మండలి సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో ఉండి ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తా అన్నారు. ఆర్థిక సహాయం అందజేయుటకు మిత్రమండలి సభ్యులు 10000, డాక్టర్ సుభాష్ చంద్రబోస్ 5000, కొల్లు వెంకటగిరి 5000 రూపాయలను అందించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల సీతారామయ్య, మేకల వెంకట్రావు, సత్య బాబు, శ్రీనివాసరావు, నరసయ్య, రామారావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బోల్లు రాంబాబు, ఓరుగంటి రవి, లింగారెడ్డి, తీగల కరుణాకర్, రామారావు, రవి, నెల్లూరి వెంకటేశ్వర్లు, పసుపులేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



మునగాల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. అని సీపీఐ(ఎం)పార్టీ మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలో కలకోవ గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ కేరళ తరహాలో 18 రకాలు నిత్యవసర సరుకులు ప్రజా పంపిణీ ద్వారా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఎండి పోయిన వరి పంట పొలాలకు ప్రభుత్వం నష్ట పరిహారం రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరినారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. లేనియెడల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, వెంకట కోటమ్మ, గ్రామ కార్యదర్శి జ్యోతి బాబు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ప్లాస్టిక్‌ను దూరం చేయొచ్చు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే దుష్ప్రయోజనాలను వివరించడం ద్వారానే ప్లాస్టిక్‌ను దూరం చేయొచ్చు అని స్నిగ్ధ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మారెడ్డి రఘుపతి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో చిన్నారులకు నిర్వహించిన వ్యాసరచన డ్రాయింగ్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. కాలనీనీ ప్లాస్టిక్ రహిత కాలనీగా మార్చాలని సదుద్దేశంతో సామాజిక కార్యకర్త, మాజీ విశ్రాంత ఉపాధ్యాయులు, కాలనీ కోశాధికారి వెల్లంకి పురుషోత్తం రెడ్డి నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలకు అండగా నిలబడతామన్నారు. ప్లాస్టిక్‌ను దూరం చేయాలను ఉద్దేశంతో చిన్నారుల్లో అవగాహన కల్పించాలని వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వ్యాసరచన డ్రాయింగ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేయబడుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు రత్న బాలరాజు, కాలనీవాసులు యాదగిరి, పోటీలో పెద్ద ఎత్తున చిన్నారులు పాల్గొన్నారు.

# యాదమ్మ మృతి పట్ల సంతాపం

మోత్కూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన బిజెపి మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ తల్లి యాదమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడంతో ఆమె మృతి పట్ల బిజెపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. యాదమ్మ మృతదేహంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, కూరాకుల వెంకన్న, రాదారపు మల్లేశం,పైళ్ల సతీష్, నల్లపోగుల వెంకటేష్, వల్లపు మల్లేశ్, బత్తిని సతీష్, నర్సింగ్, మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ రంగులతో వైభవంగా బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు

**సంప్రదాయ నృత్యాలు, సహజ రంగులతో ఇంజాపూర్, బిఎన్‌రెడ్డినగర్‌లలో ఉత్సాహంగా సాగిన బంజారాల హెూలీ సంబురాలు**

**వసంత మాసం ఆగమనానికి గుర్తుగా వసంత కేళి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబంజారా వెల్ఫేర్ అసోసియేషన ఇంజాపూర్ వారి ఆధ్వర్యంలో మన సంస్కృతి సంప్రదాయాల ప్రతిబింబంగా వ చ్చినటువంటి హోళీ పండుగ ఉత్సవాలు ఆడుతూ, పాడుతూ నృత్యం చేస్తు రసాయన రంగులను వాడకుండా సహజ సిద్ధమైన తీరొక్క రంగులనే ఒకరికొకరు చల్లుకుంటు పండుగు సంబురాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్యనాయక్ మాట్లాడుతూ హోళి పండుగ ద్వాపర యుగంలో మోళికా అనే రాక్షసి అంతమైన రోజును పురస్కరించుకొని శ్రీ కృష్ణ పరమాత్ముడు ఉత్సవాలు జరుపుకున్నట్లు పురాణాలు చెబుతున్నాయని, వసంత మాసం ఆగమనానికి గుర్తుగా వసంత కేళి ఆడడం ఆనవాయితిగా వచ్చిందని చరిత్ర చెబుతుందన్నారు. ప్రకృతి అందాలకు కొత్తదనం తీసుకువచ్చే రంగుల పండుగ హోళీ, పెద్ద, చిన్నా తేడా లేకుండా ఊరూ, వాడ ఏకమైన ప్రేమ ఆనంద సోదరభావాన్ని పంచుకొని కామ దహనం చేసి తెల్ల వారు ఝూమున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు శుభాకాంక్షలు తెలుపుకుంటు సంబరాల్లో మునిగి తేలుతూ పండుగను సంప్రదాయ బద్దంగా నిర్వహించుకోవడం గర్వకారణమని ఈ సందర్భంగా సూర్యనాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, అధ్యక్షులు కిషన్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, కోశాధికారి రామలింగం నాయక్, ముఖ్య సలహాదారులు బాధ్యనాయక్, భాష నాయక్, శివ నాయక్, బద్యనాయక్, రాజ్ మకట్లాల్ నాయక్, బాలాజీ నాయక్, క్రిష్ణనాయక్, హేంలాల్ నాయక్, రమేష్ నాయక్, లాల్సింగ్‌నాయక్, శ్రీను నాయక్, భాస్కర్ నాయ్, హరిలాల్ నాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు. బిఎన్‌రెడ్డినగర్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాదళ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో .... బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాదళ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆడుతూ, పాడుతూ నృత్యం చేస్తు రంగులను చల్లుకుంటు రంగుళ హోళీ ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంజారాదళ్ నాయకులు సూర్య నాయక్ మాట్లాడుతూ హోళీ పండుగ దేశంలో ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుందని, చిన్నా, పెద్ద అందరు ఏకమై జరుపుకునే పండుగు రంగుల కేళీ అన్నారు. రంగుల హోళీని సంప్రదాయ బద్దంగా బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, గౌరవ అద్యక్షులు డా. బోడ గన్నా నాయక్, ఇస్లావత్ చందునాయక్, అధ్యక్షులుఆతులోతు రామకోటి నాయక్, ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ నేనావత్ రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి రాత్లావత్ భరత్ లాల్ నాయక్, కోశాధికారి భూక్య రామా నాయక్, సహాయ కార్యదర్శి రమావత్ రవి నాయక్, నిర్వాహక కార్యదర్శి కరంటోతు రమేష్ నాయక్, హుస్సేన్‌నాయక్, డా. రాము నాయక్, శంకర్ నాయక్, సాగర్ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 300 విలువ చేసే పిచ్చుక గూళ్ల సెట్, డాగ్ వాటర్ బౌల్స్ పంపిణీ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃలయన్స్ క్లబ్ వనస్థలిపురం, జాగృతి అభ్యుదయ సంఘం స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం కార్యాలయంలో శుక్రవారం సన్నాహక సమావేశం జరిగింది. ఈనెల 16 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి వనస్థలిపురంలోని మీ సేవ ఎదురు రెడ్ వాటర్ ట్యాంక్ వెనుక ఉన్న శ్రీ గణేష్ కాన్ఫరెన్స్ హాల్‌లో 3 వందల రూపాయల విలువ చేసే పిచ్చుక గూళ్ల సెట్, డాగ్ వాటర్ బౌల్స్ పంపిణీ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి కల్గిన ప్రకృతి ప్రేమికులు కేవలం పేరు, మొబైల్ నెంబర్, కాలనీ పేరు వివరాలతో వాట్సాప్‌లో పొందిన గూగుల్ ఫామ్ విధిగా నింపి పంపాలని, వారికే ఈ పంపిణీ ఉంటుందని, వాట్సాప్ లో గూగుల్ లింక్ రాని వారు వేదిక వద్దనైనా ఫామ్‌ను నింపవచ్చని తెలిపారు. ఒక్కో ఫోన్ నెంబర్‌కు ఏదైనా ఒక్కటి మాత్రమే స్టాక్ ఉన్నంత వరకు ఇవ్వబడుతుందని, మీరు చెల్లించిన ఒక్క రూపాయి స్క్రీన్ షాట్ ను వి. గణేష్ 9666750383 ఫోన్ నెంబర్ వాట్సాప్‌కు పంపి ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని, వేదిక వద్దకు పంపిణీ సమయంలో వచ్చిన వారికి మాత్రమే పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. మన ప్లేట్‌లోకి ఇపుడు ఆహారం వస్తుందంటే దాని వెనుక పిచ్చుకల పాత్ర ఎంతో ఉందని, అవి మన ఆహార పంటలను ఆశించి వచ్చే చీడ పురుగులను తినేసి మనకు పంట దిగుబడిని పెంచుతాయని నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో లయన్స్ క్లబ్ వనస్థలిపురం అధ్యక్షులు విట్టా ధూరయ్య, జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, ఎస్.జె.ఎస్ నందకిషోర్, అత్తులూరి మల్లికార్జున్‌రావు, యద్దనపూడి పద్మజ, పి. రవీందర్‌రెడ్డి, నీరజ్, డా. బొగ్గు సురేష్, విష్ణుమోహన్, సంధ్యారాణి, మంగపతిరావు, నర్సింహులు, లింగయ్య, మల్లికార్జున్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ గాయత్రినగర్‌లో సంబురంగా వసంత కేళి హెూలీ వేడుకలు

- కాలనీ యువత ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగిన సంబురాలు
- వసంత మాసం ఆగమనానికి గుర్తుగా వసంత కేళి
- బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సూర్యనాయక్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీ యువకుల ఆధ్వర్యంలో హోళీ పండుగ వేడుకలు సంబుర ంగా సాగాయి. కాలనీ యుకులు సంప్రదాయ సహజ రంగులను వినియో గించు కుంటు వేడుకలు నిర్వహించారు. యువత ఒకరికొకరు రంగులు చల్లుకుంటు సంప్రదాయ నృత్యాలతో సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ మాట్లా డుతూ వసంత మాసం ఆగమనానికి గుర్తుగా వసంత కేళి ఆడడం ఆనవా యితీగా, సంప్రదాయంగావస్తుందని, ప్రకృతి అందాలకు కొత్తదనం తీసుకువచ్చే రంగుల పండుగ హోళీ అని, ప్రతి ఒక్కరిలో ఉత్సాహం, ఉరకలెత్తిస్తు, సోదర భావాన్ని పెంచే వేడుక హోళీ అని తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సింహ్మానాయక్, శ్రీ కాంత్ నాయక్, కళ్యాణ్ నాయక్, లక్ష్మన్ నాయక్, రాజా అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మధురనగర్ బీజేపీ కార్యాలయం వద్ద చిన్నారుల హోలీ సంబరాలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం మధురనగర్ కాలనీ బీజేపీ కార్యాలయంలో హోలీ సందర్భంగా కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ చిన్నారులకు రంగులు పంచి వారితో హోలీ పండుగ సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, సుకృత, సాయి యాదవ్ మరియు చిన్నారులు ఈ హోలీ సంబరాలలో సంతోషంగా పాల్గొన్నారు.



# మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

## – మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ నందు హోళీ సంబరాలను భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు ఆ పార్టీ శ్రేణులతో కలిసి జరువుకున్నారు, ఇక ప్రతినిత్యం పార్టీ సేవా కార్యక్రమాలతో బిజీగా ఉండే తమ కాంతారావు కార్యకర్తలతో మమేకమై హోలీ సంబురాల్లో పాల్గొనడం క్యాడర్ లో మరింత జోష్ పెంచింది. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ఐక్యతకు ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరువుకోవాలని అన్నారు.. మన సంస్కృ్ఎతి సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి హోలీ పండుగను జరువుకోవాలని ఆకాంక్షిస్తూ కూకట్ పల్లి ప్రజలందరికీ మాధవరం కాంతారావు హోళీ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ గౌడ్, గోపి, సత్యనారాయణ, వెంకటరమణ, భగవంత్ రెడ్డి, గణేష్, శేఖర్, సాయి, వెంకట్, ప్రేమ్, చంద్రశేఖర్, గిరివర్ధన్ రెడ్డి, శిరీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గానగర్‌లో ఘనంగా హోలీ సంబురాలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హోలీ పండుగ ను శుక్రవారం మల్కాజిగిరి దుర్గానగర్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా జరువుకు న్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అంద రూ రంగులు పూసుకుని హ్యాపీ హోలి అం టూ పరస్పరం శుభాకాంక్షలు తెలువుకుం టూ ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ...ఈ హోలి అందరి జీవితాల్లో రంగుల రంగుల హరివిల్లు వెలి విరియాలని, ప్రతి కుటుంబంలో సంతోషాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు ఎన్.శాంతబాయి, ఎన్.ఉమారాణి, డి.అఖిల్, డి.శైలజ,డి. శ్రావ ణి, ఎన్.శైలజ, దివ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# హస్తినాపురం డివిజన్‌లో అంబరాన్నంటిన హోలీ సంబరాలు




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో హోలీ పర్వదిన వేడుకలు ఘనంగా జరువుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ వీధులలో సందడి చేశారు. రంగుల మాయమైన వీధులలో ప్రజలు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలువుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పోలీసుల సూచనలను పాటిస్తూ సహజ సిద్ధమైన రంగులనే చల్లుకున్నారు. కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు హోలీ పండుగను ఆస్వాదించారు. వసంత రుతువు ఆహ్వానిస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా రంగురంగులతో హోలీ పండుగ జరువుకోవడం సాంప్రదాయంగా వస్తుంది.

# పెద్దేముల్ మండలంలో ఘనంగా హోలీ సంబురాలు...



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో హోలీ ఆడుతున్న గ్రామస్థులు.



గాజీపూర్‌లో చిన్నారులతో హోలీ ఆడుతున్న మాజీ సర్పంచ్ వీరప్ప.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 14):
పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, గాజీపూర్, మారేపల్లి, జనగాం. రుద్రారం, ఇందూరు, కందనెల్లి, అడ్కిచెర్ల, తట్టెప ల్లి, జైరాంతండా, కోండాపూర్, నాగులపల్లి, గోపాల్‌పూర్, రుక్మాపూర్, ఆత్కూర్‌తో పాటు పలు గ్రామాలల్లో శుక్రవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి ఆయా గ్రామాలల్లో గ్రామ శివారుల్లోని వీరాంజనేయ స్వామి దేవాలయాల వద్ద గ్రామ పెద్దల సమక్ష్యంలో కామ దాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్రాహ్నం 1గంట వరకు ఆయా గ్రామాలల్లో గ్రామ పెద్దలు, యువకులు హోలీ సంబరాలు జరుపుకు న్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు , పురుషులు ఒకరి పై ఒకరు రంగులు చల్లుకోని హోలీ సంబురాలు జరుపుకున్నారు. పలు గ్రామాలల్లో రంగు ల దుకాణాలు వెలిశాయి. చిన్నారులు రంగులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చుపారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలకు



సెలవు కావడంతో విద్యార్థులు ముందస్తు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో మండల నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బంజార భవన్‌లో హోలీ సంబరాలు



హోలీ సంబరాల్లో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్ :గిరిజన సోదరులు

కొడంగల్, మార్చి 14 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణ శివారులోని సేవాలాల్ మహారాజ్ బంజార భవన్‌లో శుక్రవారం గిరిజన సోదరులు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ.. హోలీ అంటే కేవలం రంగుల పండుగే కాదు..ఐక్యతను, ఆనందాన్ని పంచే పండగ అన్నారు. భారతదేశంలో భోగి, సంక్రాంతి, హోలీ లాంటి పండగలన్నీ ప్రకృతితో మనకున్న బంధాన్ని, మనుషుల మధ్య ప్రేమానురాగాల ప్రాధాన్యతను తెలియజేస్తాయన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్ సీఎం రేవంత్‌రెడ్డిపై తనకున్న అభిమానంతో చేయిపై ఉన్న టాటూకు రంగు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్‌నాయక్, రాజునాయక్, సేవ్యానాయక్, రవినాయక్, సామ్యానాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రంగుల సంబరం... ఉత్సాహంగా హోలీ వేడుకలు



అలియా బాద్‌లో..

శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 14)ః హోలీ పండుగను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. చెడుపై మంచికి సాధించిన విజయానికి ప్రతీకగా, గురువారం సాయంత్రం కాముని దహనం నిర్వహించగా, శుక్రవారం ఉదయం నుంచి రంగుల ఉత్సవం ఘనంగా కొనసాగింది. మేడ్చల్ నియోజకవర్గంలోని శామీర్‌పేట్, కీసర, ఘట్‌కేసర్, మేడిపల్లి, మేడ్చల్ ఉమ్మడి మండలాలతో పాటు మూడు చింతలపల్లి మండలంలో హోలీ సందడి కనిపించింది. చిన్నా పెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ, ఆనందోత్సాహంలో నృత్యాలు చేసుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పలుచోట్ల ప్రజా ప్రతినిధులు హోలీ వేడుకల్లో పాల్గొని, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ ఉత్సవాలతో ఊళ్లన్నీ రంగుల హరివిల్లుగా మారాయి.



లక్ష్మాపూర్ గ్రామంలో..



కీసర మండలంలో ...

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

● పాంబండ గిరి ప్రదక్షిణలో భక్తులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 14): ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కోలువై ఉన్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి స్వాగత ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి నాలుగు కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవా కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు

## అన్నోజిగూడలో ఘనంగా హోలీ సంబరాలు



హోలీ సంబరాలలో యువకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 14) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బంజారా గోర్ సమాజ్ తండా వాసులు పెద్దలు యువకులు పిల్లలు శుక్రవారం రంగులు పోసుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా హోలీ వేడుకలు





ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 14): ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో శుక్రవారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు విలీన గ్రామాల్లో ఉదయం నుండి యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. అవుశాపూర్‌లో మండల బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి నివాసం వద్ద హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, స్నేహితులతో కలిసి ఆయన వేడుకలు జరుపుకున్నారు. ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## మోమిన్ కలాన్ గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన బిజెపి అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 14)ః మండల పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపి నిధుల తో అంజూరైన సిసి రోడ్డు పనులను దిశా కమిటీ సభ్యుడు, బిజెపి అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రజలకు అందిస్తుందన్నారు. బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి గ్రామ బిజెపి నాయకులతో కలిపి పనులను ప్రారంభించారు. అనంతరం మిత్రులతో కలిసి హోలీ పండగ జరుపుకున్నారు. ఇతర పార్టీల నాయకులు మోమిన్పేట్ మాజీ జడ్ పి టి సి సభ్యులు,నా చిన్ననాటి మిత్రులతో కలిసి హోలీ పండుగ సందర్భంగా ఆర్ శ్రీనివాస్, బస్వంతం మరియు బిజెపి యువ నాయకులు గణేష్,మహేష్, మాణిక్ రెడ్డి లతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.


# ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా, వేదమంత్రోచారణల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు దంపతులతో సహా సుమారు 50 మంది దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు స్వామివారికి పట్టు వస్త్రాలు, అమ్మవారికి పుస్తె మట్టెలు అందించి, తలంబ్రాలు ఒడిబియ్యం పోశారు. శివనామ స్మరణలతో ఆలయం మారుమోగింది. కళ్యాణ మహోత్సవానికి ముందుగా పార్వతీ సమేత రామలింగేశ్వరుని భక్తులు పల్లకిలో మోస్తూ, పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని భక్తులు తిలకించిన అనంతరం పార్వతీ పరమేశ్వరులను గర్భగుడిలోకి ప్రవేశం చేయించారు. గురువారం అగ్నిగుండాల కార్యక్రమం ఉంటుంది. ఈనెల 21తో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అనంతరం భక్తులు హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, కమిటీ సభ్యులు పల్లెర్ల వెంకన్న,డి అరవిందరాయుడు, బయ్యని రాజు, పట్వారి అంజయ్య, నర్సయ్య, రాజు, డి.అరవింద రాయుడు, బీసు యాదగిరి, ఉయ్యాల అంజయ్య, మొరిగాల రాజయ్య, శివ, జనార్దన్, శ్రీను, కృష్ణ, కిష్టయ్య, గుండు శ్రీను, మందుల సురేష్, శేఖరా చారి, ఆనందం, అంజయ్య, రవి, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## కన్నుల పండుగగా

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం దేవాలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్ మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణకర్తలు గ్రామ ప్రజలు భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిలకించారు. అనంతరము దేవాలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తడక వెంకటేశం, పోచంపల్లి టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్, పద్మశాలి మహాజన సంఘం ఉపాధ్యక్షులు అంకం మురళి, ముమ్మిడి లింగ చారి, దేవాలయ ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్ కుమార్, వేశాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గుణిగంటి సుభాష్ గౌడ్, పెద్దల ముత్యాలు, సైదుగాని రాములు, బత్తుల బాలాజీ, పోనమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేశం, గోశిక శివకుమార్, జినుకల కుమార్, శ్రీను, చెరుకు శ్రీకాంత్ గౌడ్, బోడ సత్యనారాయణ, చేరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి,



చేరాల మహేందర్, శెట్టి మణికుమార్, దేవాలయ అర్చకులు గిరిదిరాచార్యులు భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారం చూపిన

# ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇటీవల స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి నల్గొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి దృషికి తీసుకవేళ్ళారు. వెంటనే స్పందించిన చైర్మన్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే శుక్రవారం ప్రజల దాహార్తి కోసం గ్రామంలో బోరు వేయించారు. అట్టి విజయవంతంగా పడడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చైర్మన్‌కు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, అరకంటి పాపయ్య, రమణారెడ్డి, పెద్దులు, యాదయ్య, బిక్షమ్మయ్య, రమేష్, నర్సింహా, వెంకన్న, సందీప్, రామలింగం, మల్లేష్, సైదులు, ఈశ్వరయ్య, నాగార్జున, పాండు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిఆలయంలో

# ఘనంగా వసంతోత్సవ వేడుకలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచ నరసింహులుగా విరాజిల్లుతున్న యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో మహా పవిత్ర రోజైన పాల్గుణ శుద్ధమి పౌర్ణమి రోజున శుక్రవారం సాయంత్రం వసంతోత్సవాన్ని నిర్వహించారు. హోలీ పండుగనుపురస్కరించుకుని స్వామి అమ్మ వారులను పట్టు వస్త్రాలు, ప్రత్యేక ఆభరణాలను, వివిధ రకాల పుష్పాలతో దివ్య మనోహరంగా అలంకరించి సేవను ఆలయ తిరు వీధుల్లో ఆలయ అర్చకులు ఊరేగింపు చేపట్టి, వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి వసంతోత్సవ వేడుకను జరిపారు. సుమారు గంటపాటు ఉత్సవం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కాండూరీ వెంకటా చార్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువ నీళ్లకు అడ్డుకట్ట వేసిన వారిపై కఠిన చర్య తీసుకోబడును

## ఎస్ఐ మధు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఏఎంఆర్ ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్‌లోని డిస్ట్రిబ్యుట్రీ సంఖ్య 25. ఈ తూమునందు సుమారు 20,000 ఎకరాలకు గుర్రంపోడు, కనగల్లు అనుముల మండలాల్లో ఆయకట్టు సాగు నీరు అందిస్తుంది. గత కొన్ని రోజుల నుండి కాలువ క్రింది చివరి భూములకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. తేది 12.03.25.న జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్‌లు స్వయంగా కాలువ వద్దకు వచ్చీ లక్ష్మిదేవిగూడెం నుండి మారేపల్లి వరకు కాలువ వెంట తనిఖీలు నిర్వహించి రైతులతో మాట్లాడి వారి సమస్య తెలుసుకోని ఇరిగేషన్ డిపార్ట్మెంటు వాళ్లకు కొన్ని సూచనలు చేయడం జరిగింది. తేదీ 13.03.25 రాత్రి కోయగురోనిబావి గ్రామం, గుర్రంపోడు మండలం, వద్ద ఉన్న తుముగేటు మూసివేసినారు. కాలువ నీళ్ళు సరఫరా నిలిచి పోయింది. కాలువపై అనధికారికంగా తూములు, కాలువకు అడ్డ కట్టలు వేయడం, చేపల చెరువుల్లోకి నీళ్లను మళ్లించడం, వంటి చర్యల వలన చివరి భూములకు సాగునీరు అందడంలేదు దీని ద్వారా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పైన తెలిపిన చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.